# సరస్వతీ పుష్కరాలలో ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న కాళేశ్వరం







జయశంకర్ భూపాలపల్లి మే 21(వుదయం ప్రతినిధి) చారిత్రాత్మక నేపథ్యాన్ని, ప్రకృతి ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు బుధవారం ఏడో రోజుకు చేరుకున్నాయి.త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు తమ శక్తి కొద్ది దానాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమించిన కాళేశ్వరంలో ప్రవహిస్తున్న అంతర్వాహిని సరస్వతి నది బ్రహ్మపత్ని పేరిట వెలియడం విశేషం. త్రిలింగ క్షేత్రంలో లింగాకారంలో యముడు, శివుడు ఒకే పానవట్టంపై సాక్షాత్కరించడమే కాకుండా, ఈ ఆలయంలో అత్యంత ప్రాశస్త్యం ఉన్న చరిత లిఖించి ఉంది. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే శివుడు,పాపాత్ములకు పనిష్మెంట్ ఇచ్చే యముడు ఒకే చోట వెలిసిన చరిత్ర కాళేశ్వరం సొంతమనే చెప్పాలి. మరో వైపున ఉత్తరాదిన దేవదారుకారుణ్యం విస్తరించిన కశ్మీర్ లో బాల సరస్వతిగా ఉద్భవించిన అమ్మవారు దండకారణ్యంలోనే మరో రెండు రూపాలలో సాక్షాత్కరించడం తెలంగాణాకే తలమానికంగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా బాసరలో జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనం ఇస్తుండగా కాళేశ్వరంలో మహా (పౌఢ) సరస్వతిగా ఆశీస్సులను అందిస్తోంది. హిమాలయాల్లో పుట్టిన సరస్వతి నది అంతర్థానం అవుతూ అక్కడక్కడ తన ఉనికిని బయటపెడుతూనే ఉంది. శతాబ్దాల క్రితమే బౌగోళికంగా వచ్చిన మార్పుల వల్ల అంతర్థానం అయిన సరస్వతి నది రెండు నదులు సంగమించే కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహిస్తోందని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. దేశంలో అత్యంత అరుదైన సరస్వతి నదికి దక్షిణాది రాష్ట్రాల్లోనే ఒకే ఒక చోట పుష్కరాలు జరుగుతున్నాయి. అది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కావడం విశేషం. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది కూడా మహా సరస్వతిగా అవతరించిన కాళేశ్వరంలోనే ఉండడం ఇక్కడ మరో ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కాళేశ్వరం తెలంగాణ, మహారాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నది. కీకారణ్యాలు కూడా విస్తరించడం వల్ల కాళేశ్వరం చరిత్ర సరస్వతి నది పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసింది.త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు పుష్కర స్నానాలతో తన్మయత్వం చెందుతున్నారు. చిన్నా, పెద్దలంతా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు చేసన్తా సంభ్రమాశ్చార్యాల్లో మునిగిపోతున్నారు. శివ నామస్మరణతో పాటు సరస్వతి నదిని పూజిస్తు పుష్కర స్నానాలు చేస్తుంటే... త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం హర హర మహదేవ అంటూ భక్తులు నినదిస్తున్నారు. మరో వైపున ఈ భోళా శంకరుని కోసం శంఖం ఉదుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.పుష్కర నదిలో పుణ్య స్నానం ఆచరించిన తరువాత దాన ధర్మాలు చేయడం కూడా ముఖ్యమని పూర్వీకులు చెప్పేవారు. ఇందులో భాగంగా నేటికీ కూడా పుష్కర నదీ తీరంలో దానాలు చేసే సాంప్రాదాయం కొనసాగుతోంది. ఏడో రోజున గృహదానం, పీటల దానం, శయ్య దానం చేయడం వల్ల శుభం కలుగుతోందని చరిత్ర చెబుతోంది. అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే... ఆధ్మాత్మిక భావనతో పుణ్య స్నానాలు చేయడం వల్లే ఫలితం దక్కదు... దాన గుణాన్ని కూడా అలవర్చుకోవాలన్నదే నాటి తరం అభిమతం. అయితే ఇప్పుడిదో సెంటిమెంట్ గా మారిపోయి పెద్దలు ఆచరించారని, మేమూ ఆచరిస్తున్నామని దానాలు చేస్తున్నారు. వాస్తవంగా పుణ్య స్నానం ఆచరించి పునీతులు కావడం కాదు మానవత్వాన్ని ప్రదర్శించడంతోనే పరిపూర్ణత దక్కుతుందన్నదే ఈ ఆచారంలో దాగి ఉన్న నిగూఢత.గోదావరి నది ప్రవహించే ఎగువ ప్రాంతానికి త్రివేణి సంగమంగా ఉన్న కాళేశ్వరం ప్రాంతానికి చాలా వైవిద్యమైన పరిస్థితులు ఉంటాయి. ఎగువ ప్రాంతంలో మానేరు లాంటి చిన్న చిన్న నదులు మాత్రమే గోదావరి నదిలో కలుస్తుండడం వల్ల నీరు అంతగా గోదావరి నదిలో కనిపించదు. కానీ కాళేశ్వరం వద్దకు చేరుకున్న తరువాత ప్రాణహిత నది నుండి భారీగా జలాలు గోదావరి నదిలో వచ్చి కలుస్తూనే ఉంటాయి. దీంతో కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నీటి కొరత అనేది ఉండదన్నది వాస్తవం. అయితే ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమించడం వల్ల, దిగువ ప్రాంతానికి వస్తున్న గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉండడం వల్ల కాళేశ్వరం ప్రాంతంలో నది తీరం అంతా వెడల్పుగా విస్తరించింది. ఇక్కడ గోదావరి దాదాపు 2 నుండి 3 కిలో మీటర్ల మేర ప్రవహిస్తోంది. నది ప్రవహానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఇసుక కనిపిస్తుండడంతో నీటి ప్రవాహం చిన్న పాయలా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఎగువ గోదావరితో పాటు దిగువ గోదావరి ప్రాంతంలో కన్న ఎక్కువ నీటి లభ్యత కాళేశ్వరం త్రివేణి సంగమంలోనే ఎక్కువ ఉంటుంది. నీటి ప్రవాహం కూడా దిగువ ప్రాంతానికి సాగుతున్నందున కాళేశ్వరంలో పుణ్య స్నానాలు చేయడం వల్ల రుగ్మతలు సోకే అవకాశం కూడా ఉండదు.

## డాక్టర్ రాంబాబు కు నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నారాయణపేట టౌన్ మే 21 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా సాధనలో తన ప్రత్యేక ఉనికిని చాటి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సారథిగా అందరి మన్ననలు పొంది, పేదల పాలిట పెన్నిధిగా ఒక వెలుగు వెలిగి అకాల మృతి చెందిన డాక్టర్ రాంబాబు పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. వారు లేని లోటు తీరనిదని వారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి సతీమణి, కూతురునకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటూ హాలో ఆత్మ శాంతించాలని వారు సందర్భంగా భగవంతుని ప్రార్థించారు. నివాళు లు అర్పించిన వారిలో నారాయణపేట ఏఎంసీ మాజీ చైర్మన్లు బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజు,మాజీ కౌన్సిలర్లు గందె చంద్రకాంత్, బోయ రమేష్, ఆలనూరు వినోద్, శివన్న సైన్యం కురువ మనోజ్, బండి ఆనంద్, మసి పవన్, జరంగు రాము, గడ్డం వినోద్, కార్తీక్, సిద్ధం లక్ష్మణ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత..



నాగర్ కర్నూల్ మే 21(వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా మరణించిన కుటుంబనికి అదే గ్రామానికి చెందిన శెట్టి రాజేష్ కుమార్,విష్ణువర్ధన్ రెడ్డి లు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.చింతి గారి ఉషమ్మ,(47),నక్క బాలస్వామి (48) ఇటీవల అకస్మాత్తుగా ఆకస్మికంగా మరణించారు వాళ్ళ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండడంతో వాళ్ల కుటుంబాలను పరామర్శించి,ఒక్కొక్కరికి 5వేల రూపాయల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపిటిసి ఉషన్న , చిన్నయ్య,వెంకటేష్ , వీరస్వామి లు ఉన్నారు.

## నూతన తాహసీల్దార్ కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



అన్నపురెడ్డిపల్లి మే 21: (వుదయం ప్రతినిధి ) అన్నపురెడ్డిపల్లి మండలానికి నూతన తహసీల్దార్. %+% పుల్లారావు ని మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్స వెంకట్. వేముల రమణ. భ్రమరాంబసమేత. మల్లికార్జున స్వామి. దేవాలయం. చైర్మన్ మల్లెల నరసింహ రావు. మండల కాంగ్రెస్ నాయకులు. నకిరికంటి వెంకటేశ్వరావు. వేముల కృష్ణా రావు. బొల్లికోండ సత్యం. గోపాల రావు. వీరబోయిన నాగేశ్వరావు. దుబ్బాకుల రాము. ఇనప నూరి జమలయ్య. బాలసాని శ్రీను. చల్ల వెంకట్రావు. కట్ట శివ. మానికలసోమయ్య. యర్ర బాబు. వీరబోయిన నాగరాజు. గఫార్. సయ్యద్ అహ్మద్. తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



పెద్దవంగర, మే 21 (వుదయం ప్రతినిధి):దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలు గా ప్రాతినిధ్యం వహించే స్తాయికి భారతదేశాన్ని ముందకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను అందిపుచ్చుకొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెరుకు సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, మండల సీనియర్ నాయకులు డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి, దుంపల ఉప్పలయ్య, లింగమూర్తి, బానోత్ వెంకన్న, కనుకుంట్ల నరేష్, చిలుక సంపత్, ముసుకు శోభన్, జాటోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు



జన్నారం, మే 21(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళు లు అర్పించారు.రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జన్నారంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని,రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**


**నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు...**

**కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి...**

**ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు...**

**మెట్పల్లి మండలం బండలింగాపూర్ గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ...**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల మే 21 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు బుధవారం మెట్పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు అందుబాటులో ఉండాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని ప్రతిరోజు మిల్లులకు పంపాలి రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత హామా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని సెంటర్ అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ డిసిఓ మనోజ్ కుమార్ మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కర్ణాటక రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం..

**ఒకే కుటుంబంలోని నలుగురు గద్వాల వాసులు మృతి**



గద్వాల మే 21 (వుదయం ప్రతినిధి) కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో కారు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెందొడ్డి గ్రామానికి చెందిన టి. భాస్కర్, ఆయన భార్య పవిత్ర, కుమారుడు అభిరామ్, కూతురు జ్యోత్స్నతో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందారు. భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలతో బయటపడ్డాడు. భాస్కర్ విజయపుర పట్టణంలో కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తున్నారు. వారి కుటుంబం గద్వాల పట్టణలోని బీసీ కాలనీలో నివసిస్తున్నారు.

ఇంకా పూర్తి సమాచారం తెలియల్సి ఉన్నది.

## ఒక్కో మహిళ 50 మొక్కలు నాటాలి

నర్సాపూర్, మే 21(ఏ.ఎం.ఎస్): జూన్ 5 నుంచి నెలరోజుల పాటు ఒక్కో మహిళ మొక్క యాబై మొక్కలు నాటాలని మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలోని రాజంపేటలో 'ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ మిత్ర' కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా మహిళలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో మేనేజర్ సూర్య ప్రకాష్, ఏఈ రఘు, టిఎంసి విజయ భారతి పాల్గొన్నారు.

## పిడుగు పడి గొర్రెల కాపరి మృతి

**ఓటాయి గ్రామం లో విషాద ఛాయలు**





కొత్తగూడ మే 21(వుదయం ప్రతినిధి ):పిడుగు పడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన మండలంలోని ఓటాయి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఏషాబోయిన చేరాలు (55) తను గొర్రెలను మేపుకొని జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే సరసనపెల్లి సమీపంలో గొర్రెలను మేపడానికి వెళ్లగా గాలి దుమారం, పాటు ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షానికి అకస్మాత్తుగా పిడుగు పడటంతో.. ఏషాబోయిన చేరాలు అక్కడికక్కడే మృతి చెందాడు.పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతిచెందడం తో ఓటాయి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్



అలంపూర్ మే 21 (వుదయం ప్రతినిధి) అయిజ పట్టణంలోని పాత గ్యాస్ ఆఫీస్ దగ్గర గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ మాట్లాడుతూ దేశం లో ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానం పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీ గారిదే అని అన్నారు. భవిష్యత్ భారతం కోసం కలలు కన్న రాజీవ్ గాంధీ సేవలు,ఈ తరం కోసం మార్గదర్శకంగా నిలిచాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం దిగుమతిలో ఇబ్బందులు.

## శ్రీనివాస పారాబాయిల్డ్ రైస్ మిల్ యజమానిపై రైతులు వాహన డ్రైవర్లు ఆగ్రహం.



ఖానాపురం మే 21 (వుదయం ప్రతినిధి) ఆరువాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నల వరి ధాన్యం దిగుమతులలో శ్రీనివాస పారాబాయిల్డ్ రైస్ మిల్లు యజమాన్యం రైతుల వరి ధాన్యం దిగుమతులు చేసుకోకుండా రైతులను వాహన డ్రైవర్లను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురు రైతులు ధాన్యం లోడుతో వచ్చిన ట్రాక్టర్ల లారీల వాహనల డ్రైవరు ఆరోపించారు. ఈ సందర్భంగా పలువు రైతులు వాహన డ్రైవర్లు మాట్లాడుతూ మిల్లు యాజమాన్యం రైతుల అన్న వాహన డ్రైవర్లన్నా ఏ మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నట్లు వారు తెలుపుతూ రైతుల పట్ల వాహనదారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లు యజమాన్యంపై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని రైతుల వరి ధాన్యం లోడుతో వచ్చిన వాహనాలలోని వరి ధాన్యమును వెనువెంటనే దిగుమతులు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు వాహనదారులు ఉన్నతాధికాలను కోరుతున్నారు.

# పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షున్ని సన్మానించిన అమాలి సంఘం.

పరకాల మే21 (వుదయం ప్రతినిధి): పరకాల ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగాఏకగ్రీవంగాఎన్ని కయినా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందే వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నవత బ్రదర్స్ శివాజీని,కోశాధికారి గా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను పరకాల హమాలి సంఘం తరపున శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు మరియు హమాలీ సంఘం సభ్యులు ఆదాము, సామ్యూల్, రమేష్, వెంకట్ పలువురు



హమాలీ సంఘం సభ్యులు నూతన కమిటీ సభ్యులకు బొకేలు అందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

# క్యూఆర్ కోడ్ అండ్ సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు రెండవ స్థానం...

-ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు ఆరవ స్థానం...
-మొదటి పది స్థానాలో జిల్లాకు రెండు స్థానాలు...
-రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న పోలీసు అధికారులు..
-ప్రత్యేకంగా అభినందించిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల మే 21 (వుదయం ప్రతినిధి) ప్రజలకు బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు పోలీస్ శాఖ గురించి స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు? పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ సేవలు లభిస్తున్నాయా ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు క్యూ ఆర్ కోడ్ సి ఎఫ్ సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక కాగా జగిత్యాల జిల్లా నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేడిపల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్ (రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం) ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ (రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానం ) వచ్చి ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా లుగా ఎంపిక కావడం జరిగింది బుధవార హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నందు పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది జిల్లా పోలీసు శాఖకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు తమ కృషి నిష్ట సమర్ధతతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చి ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



ధర్మపురి మే21(వుదయం విలేకరి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన బుధవారం ధర్మపురిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి పట్టణానికి చెందిన వొడ్నాల భూమేశ్వర్ తన భార్య బిందు కరీంనగర్ లో టిటిసి ట్రైనింగ్ చేస్తుంది. ప్రతి రోజు ధర్మపురి నుంచి బస్సు ఎక్కి కరీంనగర్ వెళు ంది. ఎప్పటి లాగే బుధవారం బిందు భర్త భూమేశ్వర్ తన బైకుపై తన భార్యను బస్సు ఎక్కిద్దామని బస్టాండుకు వెళ్లుచుండగా బస్సు వెళ్ళి పోయింది. బస్సు ఆపి తన భార్యను బస్సు ఎక్కిద్దామని బుద్దేష్ పల్లె వైపు వైపు వెళ్తుండగా ఉదయం సమయం 7 గంటలకు ధర్మపురి శివారులోని భారత్ పెట్రోల్ బంక్ చేరుకోగానే వారికి జగిత్యాల నుంచి ఎదురుగా ధర్మపురి వస్తున్న టాటా ఏసీ వాహనం అకస్మాత్తుగా కుడివైపు పెట్రోల్ బంక్ వైపు తిప్పి వారి మోటార్ సైకిల్ నీ ఢీ కొట్టినాడు. వెంటనే భార్యాభర్తలిద్దరూ మోటార్ సైకిల్ నుండి కింద పడగా భూమేశ్వర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బిందు కుడి కాలుకు గాయమైంది. వారి బంధువులకు ఈ విషయం తెలవగా వారిని చికిత్స గురించి 108 అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకుపోయినారు. భూమేష్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపగ మెరుగైన చికిత్స గురించి కరీంనగర్ శ్రీ లక్ష్మీనరసింహ ఆసుపత్రికి తీసుకొని పోగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. టాటా ఏసీ వాహనం నడిపిన డ్రైవర్ సల్లూరి రాజేష్ గా గుర్తించారు.వొడ్నాల బిందు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

# తోటి కార్మికునికి అండగా నిలిచిన టిజిడబ్ల్యూడబ్ల్యూసి



జన్నారం, మే 21(వుదయం విలేకరి) ఆపదలో ఉన్న తోటి గల్ఫ్ కార్మికునికి తెలంగాణ గల్ఫ్ కార్మికులు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు.జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన దేవి ప్రభాకర్ సౌదీ అరేబియాలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.కాగా ఇటీవల ప్రభాకర్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ స్వదేశానికి వచ్చాడు.విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలెడ భూమయ్య తోటి గల్ఫ్ కార్మికుల కలిసి బుధవారం రోజున ప్రభాకర్ కు వైద్య ఖర్చుల నిమిత్తం 22,600 రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు లింగాల వెంకటేష్, కార్యదర్శి గజ్జెలి ఇజ్రాయెల్, కల్లెడ లచ్చన్న, వేల్పుల రాజు, లింగాల గంగయ్య పాల్గొన్నారు

# వివాహ వేడుకకు హాజరైన

## ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మే 21 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు బుధవారం ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన పోలీస్ యుగంధర్ రెడ్డి కుమార్తె ( హర్షిణి వేడ్స్ రోహిత్ రెడ్డి ) ల చందూర్ నాగప్ప నాయుడు ఫంక్షన్ హాల్ బీచుపల్లి నందు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షా శిబిరం

## కంటిశుక్లం శస్త్రచికిత్సలు



అలంపూర్ మే 21 (వుదయం ప్రతినిధి)శంకర కంటి ఆసుపత్రి, భవిష్య భారత్, ఎస్బీఐ ఫౌండేషన్ సహకారంతో ఉత్తనూర్ గ్రామంలో ప్రత్యేక కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించింది. మొత్తం 78 మంది వ్యక్తులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. 13 మంది కంటిశుక్లం శస్త్రచికిత్సల కోసం గుర్తించబడ్డారు. అదనంగా 22 మంది రోగులు ఉచిత రోగలక్షణ పరీక్షలు చేయించుకున్నారు. శస్త్రచికిత్సల కోసం సూచించబడిన రోగులందరినీ ఉచిత శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు. రానుపోను ఉచిత రవాణా సౌకర్యం కల్పించబడింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డా.నర్సింహులు, డా.ఇందు, లాబ్ టెక్నిషియన్ యశోద, ఫార్మసిస్ట్ అరుణ, రాము, సబ్ సెంటర్ స్టాఫ్ పాల్గొన్నారు.

# నా భూమిని కాపాడండి..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణంలో సర్వే నెంబర్ 142, లో ఒక ఎకరం ఏడు గుంటలు భూమి సంతోష్ కు 80 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ఇనామ్ క్రితం అందచేశారు 80, సంవత్సరాల నుండి రికార్డు లో సంతోష్ కొనసాగుతున్నాడు, ఇదే భూమిని పక్క గేటు వ్యక్తులు భూమిలో మాకు కూడా హక్కు ఉంది అంటూ సంతోష్ ను ఇబ్బందులకు గురి చేయడంతో సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇనామ్ క్రితం మా కుటుంబానికి అందచేసిన భూమిని అధికార పార్టీ నాయకులు కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని దయచేసి అదికారులు భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి అదికారులు న్యాయం చేయాలని కోరారు..

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భూమేష్ అంత్యక్రియల్లో పాల్గొన్న

## -ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్



ధర్మపురి మే 21(వుదయం విలేకరి): ధర్మపురి పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం ఉదయం టాటా ఏసీ,బైక్ ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన పట్టణానికి చెందిన వోడ్నాల భూమేష్ అంత్యక్రియలు సాయంత్రం నిర్వహించగా,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంత్యక్రియల్లో పాల్గొని భూమేష్ మృతదేహానికి నివాళులు అర్పించారు.భూమేశ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతి తెలిపారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతోనే కొనుగోలు చేయాలి.

-దిగుమతులలో అలసత్వం వహిస్తున్న మిల్లు యజమాన్యంపై చట్టపరమైన చర్య తీసుకోవాలి.
-నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్.



ఖానాపురం మే 21 (వుదయం ప్రతినిది) అనుకోకుండా ప్రకృతి వైపరీత్యంతో కురిసిన భారీ వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతుకు ఎలాంటి కటింగ్ తరుగు లేకుండా వెంటనే సంబంధిత మిల్లుల వద్ద దిగుమతులు చేసుకోవాలని లేనియెడల రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పరంగా ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మండలంలోని బుధవారం కురిసిన అకాల వర్షానికి రైతన్నలు పంట పొలాల వద్ద కొనుగోలు కేంద్రాల వద్ద పోసిన వరి ధాన్యం కొంతమేర తడిసిన అట్టి తడిసిన రైతుల వరి ధాన్యాన్ని ఎలాంటి కోతలు కటింగ్ లేకుండా కొనుగోలు చేసి తక్షణమే సంబంధిత మిల్లుల వద్ద దిగుమతులు అయ్యే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలుపుతూ, ధాన్యం దిగుమతులలో ప్రతిసారి శ్రీనివాస పారాబాయిల్డ్ రైస్ మిల్ యజమాన్యం రైతుల ధాన్యం తీసుకోవడంలోగాని దిగుముతులలోగాని ఇబ్బందుల గురి చేస్తున్నట్లు పలువురు రైతులు తనకు సమాచారం అందించినట్లు తెలుపుతూ, ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు స్పందించి వెంటనే రైతుల వరి ధాన్యం దిగుమతులలో ఇబ్బందుల గురి చేసే మిల్లు యజమానులపై చట్టపరమైన చర్య తీసుకుని మరల ఇలాంటి సంఘటన పురావతం కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలుపుతూ, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే నాయకులు పార్టీ ఎక్కడ ఉందని ఆయన తెలుపుతూ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న పట్టించుకున్న పాపాన రైతు ప్రభుత్వం పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో రైతుల ధాన్యం కొనుగోలు ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులను ఇబ్బందులు పెట్టకుండా కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని వెనువెంటనే సంబంధిత కొనుగోలు ఇన్చార్జిలచే కొనుగోలు చేయించామని తెలుపుతూ, అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం అందించి ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిదేనన్నారు.

# ఆపరేషన్ సింధు విజయాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞత గా ర్యాలీ...

కోరుట్ల మే 21 (వుదయం ప్రతినిధి) ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా అలాగే భారతదేశ ఐక్యత దేశభక్తి సమైక్యతను ప్రజలకు చాటిచెప్పే ఉద్దేశంతో సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల పట్టణ కొత్త పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నంది చౌరస్తా వరకు తిరంగా యాత్ర నిర్వహించారు ఈ యాత్రలో మన త్రివిధ దళాల ధైర్య సాహసాలను స్మరిస్తూ దేశానికి మనమిస్తున్న మద్దతును తెలిపేలా కుల మత వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ మూడు రంగుల జెండా చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారు పార్టీలకు అతీతంగా ప్రతి యొక్క భారతీయుడు ఇట్టి ర్యాలీలో పాల్గొన్నారు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ తో పాటు



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ కౌన్సిలర్ మాడవేణి నరేష్ నాయకులు ఇందూరు సత్యం ఇందూరు తిరుమల వాసు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చే భాద్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది ఎమ్మెల్యే జారె

మే 21 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం దబ్బతోగు గ్రామంలో పేద మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చుటం కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు హక్కు పత్రాలను స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సారే ఆదినారాయణ మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల కలగానే మిగలకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని హక్కుగా భావించిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 వందల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిందన్నారు ఐటీడీఏ పరిధిలో ఉన్న నియోజకవర్గాలకు అదనంగా మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని



త్వరలోనే మరి కొన్ని ఇండ్లు తీసుకొచ్చి అర్హులైన పేదలకు కానుకగా అందిస్తామన్నారు ప్రభుత్వ విధివిధానాలను అనుసరించి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ హౌసింగ్ ఏఈ జి రాము గారు, అశ్వరావుపేట హౌసింగ్ ఏఈ మదన్ కుమార్ , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , ఎంపీఓ సీతారామరాజు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# పాఠశాలల పునః ప్రారంభం రోజునే విద్యార్థి చేతికి పాఠ్యపుస్తకాలు

## -డీఈవో ఏ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ మే 21 (వుదయం ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలల్లో చదివివే విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరం పునః ప్రారంభం రోజునే పాఠ్య పుస్తకాలు అందజేసేందుకు చర్యలు చేపట్టినట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పాఠ్యపుస్తకాల గోదాం నుండి 20 కేజీబీవీలు,28 రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలకు తరలించే పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని డిఈవో రమేష్ కుమార్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... వచ్చేనెల జూన్ 12న ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభిస్తారన్నారు. ఆ రోజు నాటికి విద్యార్థి చేతిలో పుస్తకాలు ఉండేందుకు గాను అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. 1వ తరగతి నుంచి 10 తరగతి వరకు పూర్తిస్థాయిలో ఇస్తున్నట్టు వివరించారు. పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా కేజీబీవీలు, గురుకుల పాఠశాలలకు నేరుగా జిల్లా స్థాయి నుండి చేరవేస్తున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ లకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీ చేసిన వాటి వివరాలను



రిజిస్టర్లో పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 70390 మంచి విద్యార్థులకు 3,98,660 పాఠ్యపుస్తకాలు అవసరం కాగా ఇప్పటివరకు 80% పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, ఈనెల చివరి వరకు మండలాలకు చేరవిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టెక్స్ట్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహ, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, వెంకటేశ్వర్లు శెట్టి, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు